## షణ్ముఖన్

మింట నెచటనో మెరయు  చుక్కల
కంట చూచితి కాంక్ష లూరగ
కాంక్ష లూరినకొలది చుక్కలె
కాంచి బ్రదుకే గడపితినన్.

చేతి కందెడు పూలకొరకై
చేయి చాపక చేరి కోరక
దూరముగ లే వంచు వానిని
దూరి వదలితిని.

మింట చుక్క లదృశ్య మాయెను
చేతి కందెడు పూలు వాడెను
సారహీనపు జీవీతమునకు
కోరికలె మిగిలెన్.

పక్షి వలె నాకాశ నిర్మల
పథ విహారస్వేచ్ఛ గోరితి
పక్షములు లే వం చెరుంగక
ప్రాకులాడుచు పొగిలితిన్.

ముగిసి చనె నూరేళ్ళబ్రదు కిటు
మూడు నాళ్ళకె ముక్క లాయెను
మోడు మ్రాకై పూయకుండగ
వాడి తూలిన తీవనైయె.

తళుకు బంగరు తార లేలా ?
తలకు మీరిన తలపు లేలా ?
వలచి పొందగ గగనసుమములు
కలయె జీవితము ?

**చుక్కలు - కృష్ణశాస్త్రి**